ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 15-7-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నదీ జలాలపై కేంద్ర జలశక్తి శాఖ రేపు ఏర్పాటు చేసిన సమావేశం ఎజెండాలో మార్పులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది.

2. యాక్సియం-4 మిషన్ లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా మరో ముగ్గురు ఈరోజు సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు. వీరు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజులు గడిపి తిరిగి వచ్చారు.

3. బీసీ రిజర్వేషన్లలో మరే ఇతర వర్గాలను చేర్చవద్దని - కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

4. వచ్చే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**BANAKACHARLA:**

జలశక్తి మంత్రిత్వ శాఖ రేపు ఏర్పాటు చేసిన సమావేశం ఎజెండాలో మార్పులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం జలశక్తి కార్యదర్శికి రాసిన లేఖలో కోరింది. నదీ జలాల కేటాయింపుకు సంబంధించిన సమస్యలు పరిష్కకరించడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశం రేపు జరగనుంది. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి – జలశక్తి కార్యదర్శికి రాసిన లేఖలో గోదావరి – బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఎజెండాలో చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గోదావరి – బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చను వాయిదా వేసి,

తెలంగాణ ప్రతిపాదించిన ఎజాండాను చేర్చాలని ఆ లేఖలో కోరారు. కృష్ణా నదిపై పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పాలమూరు, డిండీ ప్రాజెక్టులకు జాతీయ హోదా, ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టిఎంసీల నీటి కేటాయింపు వంటి అంశాలపై చర్చించాలని తెలంగాణ ప్రతిపాదించింది. ఇదిలా ఉండగా, బనకచర్లపై తన అభిప్రాయాన్ని కేంద్రానికి స్పష్టంగా తెలియజేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రికి బనకచర్లకు మద్దతిస్తారని కూడా ఆయన హామీ ఇచ్చారు.

**DESK**

**AXIOM-LANDING:**

యాక్సియం-4 మిషన్ లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా మరో ముగ్గురు సిబ్బంది అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజులు గడిపిన తర్వాత ఈరోజు సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు. స్పేస్ ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ఈ మధ్యాహ్నం కాలిఫోర్నియా లోని పసిఫిక్ మహా సముద్రం తీరం శాండియాగోలో దిగింది. భూమి గురుత్వాకర్షణకు అనుగుణంగా నలుగురు వ్యోమగాములు ఏడు రోజుల పాటు పునరావాస కేంద్రానికి వెళ్లారు. యాక్సియం-4 మిషన్ అంతరిక్ష యాత్ర గత నెల 25న ఫ్లోరిడా నుండి ప్రారంభమైంది. గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ISS ను సందర్శించిన మొదటి భారతీయుడు, 1984 లో అంతరిక్షంలోకి వెళ్లిన వింగ్ కమాండర్ రాకేష్ శర్మ తర్వాత రెండవ భారతీయ వ్యోమగామి. ISS లో ఉన్న సమయంలో శుక్లా ఏడు భారతదేశ నిర్దిష్ట మైక్రో గ్రావిటీ ప్రయోగాలు నిర్వహించారు. ఈ ప్రయోగాలు – భవిష్యత్ గ్రహ మిషన్, దీర్ఘకాలిక అంతరిక్ష నివాసం కోసం కీలకమైన డేటాను రూపొందిస్తాయి.

**NSD**

**BC-RESERVATIONS:**

రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు ప్రతిపాదించిన 42 శాతం రిజర్వేషన్లలో మరే ఇతర వర్గాలను చేర్చవద్దని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

సిరిసిల్లలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన... ఇతర వర్గాలను బీసీ జాబితా నుంచి తొలగిస్తేనే ఈ ప్రతిపాదనకు మద్దతు లభిస్తుందని, 42 శాతం రిజర్వేషన్లు బీసీ వర్గాలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చాలని అన్నారు. అంతకుముందు, ఆయన 10వ తరగతి విద్యార్థులకు మోదీ గిఫ్ట్ సైకిళ్లను పంపిణీ చేశారు. త్వరలోనే ఎల్ కె జి విద్యార్థులకు మోదీ ఉచిత కిట్లను పంపిణీ చేస్తామని కూడా ప్రకటించారు.

**S/B ... BANDI SANJAY**

**PTC, RJS**

**CM – BULK DRUGS:**

హైదరాబాద్ ను ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. శామీర్ పేట జీనోమ్ వ్యాలీలో ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు ఆయన ఈ ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ... దేశంలో 43 శాతం బల్క్ డ్రగ్స్ - హైదరాబాద్ లోనే ఉత్పత్తి అవుతున్నాయని చెప్పారు. ఈ రంగంలో ప్రభుత్వ విధానాలను మరింత సరళీకృతం చేస్తామని చెప్పారు. రానున్న పదేళ్లలో రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి జీనోమ్ వ్యాలీ సహకారాన్ని కోరుతున్నట్లు చెప్పారు.

**MSL**

**INDUSTRY – ELECTRICITY BILLS:**

పెండింగ్ లో ఉన్న విద్యుత్ బిల్లులు ముఖ్యంగా – పరిశ్రమల పెండింగ్ విద్యుత్ బిల్లులను ఒకేసారి పరిష్కరించాలని ప్రభుత్వం యోచిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. హైదరాబాద్ లోని తెలంగాణ వాణిజ్య పరిశ్రమల శాఖలో ఈరోజు జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ భట్టి... రాష్ట్ర శ్రేయస్సును పెంపొందించడానికి ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఫ్యూచర్ సిటి ఒక గేమ్ చేంజర్ గా మారుతోందని అన్నారు.

**MSL**

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**BRS:**

గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన ఓటర్లలో, ముఖ్యంగా నిరక్ష్యరాస్యులు, వృద్ధ ఓటర్లలో గందరగోళాన్ని నివారించడానికి కారు గుర్తును పోలిన చిహ్నాలను తొలగించాలని బిఆర్ఎస్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. ఈ మేరకు పార్టీ ఎన్నికల సంఘానికి ఒక వినతి పత్రాన్ని అందజేసింది. ఎన్నికల్లో కారు గుర్తును పోలిన మరే ఇతర చిహ్నాల జారీని ఉపసంహరించుకోవాలని లేదా వాటిని నిలిపివేయాలని అభ్యర్థించింది.

**MSL**

**BRS – EDUCATION:**

ప్రభుత్వ నిర్వహణలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు, విద్యార్థుల మరణాలు ఆందోళనకరంగా పెరగడం పట్ల బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆరోపించారు. గత ఏడాది కాలంలో వెయ్యికి పైగా ఇటువంటి సంఘటనలు జరిగాయని పేర్కొంటూ... తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

**MSL**

**THUMMALA:**

వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పరపతి సంఘాలు తమ వైఖరి మార్చుకోవాలని, ఆర్థిక పరిపుష్టి సాధించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తి సంఘాల సదస్సులో మంత్రి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 10 వేల ఎఫ్ పి వో ల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న ప్రాథమిక సహకార పరపతి సంఘాల్లో 311

సంఘాలను ఎఫ్ పి వో లుగా ఎన్నికల చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలన్ని ఆర్థికంగా నిలదిక్కుకోవడానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

**MSL**

**HOUSING:**

ఆర్థిక కారణాల వల్ల ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేయలేక పోయిన వారికి మహిళా స్వయం సహాయక సంఘాలు, బ్యాంకుల ద్వారా సహాయం అందించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని పంచాయత్ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క చెప్పారు. కామారెడ్డిలో ఈరోజు మాట్లాడుతు సీతక్క... అధికారులు నిబద్ధతతో పని చేయాలని, క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని కోరారు.

**S/B ... SEETHAKKA**

**PTC, KMR**

**HOUSING MANCHERIAL:**

మరో మూడు దఫాల్లో ఇందిరమ్మ ఇళ్లను పంపిణి చేయనున్నట్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండల ప్రధాన కార్యాలయంలో రేషన్ కార్డులను పంపిణి చేసిన తర్వాత మాట్లాడుతూ ఆయన... ఈ రేషన్ కార్డుల పంపిణి నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన వారందరికి సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు లభిస్తాయని అన్నారు.

**S/B ... జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**PTC, MNCL**

**BADRADRI KOTHAGUDEM:**

ప్రజలు ముఖ్యంగా యువత తమ బ్లడ్ గ్రూప్ ను తెలుసుకుని అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడేందుకు సిద్దంగా ఉండాలని భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ లో రవాణ శాఖ, ట్రాఫిక్

పోలీసులు, ఇతరులతో కలిసి నిర్వహించిన రక్త పరీక్షా శిబిరాన్ని ఆయన ఈరోజు ప్రారంభించారు.

**S/B … JITHESH V PATIL, COLLECTOR, BKGM**

**PTC, BKGM**

**WEATHER:**

రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని జిల్లాల్లో ఆ మరుసటి రోజు భారీ వర్షాలు కురుస్తాయి. ఈరోజు కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈశాన్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో రాష్ట్ర వ్యాప్తంగా 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఆ శాఖ అధికారులు తెలియజేశారు.

**DESK**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం *7* గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 15th JULY, 2025**
**MSL:HR (Released at 16:03) PAGE NO: 01**

**<u>BRS- EDUCATION:</u>** BRS working president K Traka Ramarao today expressed his anguish over the alarming rise in food poisoning incidents and deaths of students in the government-run Gurukul residential schools. He held the government responsible for the incidents alleging that its criminal negligence. Stating that over thousand incidents reported during the past one year, he demanded urgent corrective measures. ---MSL 6

**<u>INDUSTRY- ELECTRICITY BILLS</u>**: Dy Chief Minister Mallu Bhatti Vikramarka today said the government is thinking over one-time settlement of

pending electricity bills, especially of industries. Speaking at the meeting at the Telangana Chamber of Commerce and Industries, in Hyderabad, he said the government, industry and people should work together to enhance prosperity and take it to each house in the state. Stating that future city will be a game changer, he said creating prosperity is only a tool and fulfilling the aspirations of the people is the aim of the Government. He said Hyderabad will develop beyond one's imagination, if Musi rejuvenation and RRR projects completed. ----MSL 9

**CM- BULK DRUGS:** Chief Minister A Revanth Reddy today said the government is carrying forward simplified industrial policies despite change of rule. He sought cooperation from the Genome valley to make the state a one trillion economy in next ten years. Speaking after laying the foundation stone to the new unit of Ichor Biologics at Shameerpet near Hyderabad, he said Hyderabad is becoming the world capital of bulk drugs as 43 per cent of the country are produced from Hyderabad. He said Hyderabad is going to become Data City in the coming days. He also stated that 3.28 lakh crore rupees investments ever since he formed the Government in the state. ---MSL 9

**MULUGU SHGs:** In Mulugu district, over 5,200 women self help groups have received 8.97 crore rupees towards interest subvention during last fiscal. Informing this Mulugu collector Divakar TS said these funds will be distributed during Indira Mahila Shakti celebrations soon. He further informed that over 4,400 SHGs got 3.26 crore rupees interest subvention during the 2023-24. PTC/MULUGU 5



**WEATHER:** Light to moderate rains likely to occur in some districts across the State for next three days while some districts may receive heavy rains on the day after. MET officials informed that thunderstorm may occur in some districts today. Low level winds upto 30 – 40 kmph may be witnessed across the State as a low pressure area formed up to Northeast Bay of Bengal. DESK 5

**BRS:** BRS today urged the State Election Commission to delete the identical symbols to the Car symbol to avoid confusion among the voter especially illiterate and aged voters from rural background. The party gave a representation to this effect to the commission. The party also requested the commission to either withdraw or freeze the issuance of free symbols identical to the Car. The party identified three symbols Camera, Chapati Roller, and Ship has it suspects confusion among the voters between these free symbols. MSL 7

**CANTONMENT:** Secunderabad Cantonment board is going to prepare a beautification plan with parks, open gyms and underground drainage among others. Malkajgiri Paraliament Member Etela Rajendar informed this to the media after a meeting of Cantonment board today. He also said RamannaKunta which is filled with drain water now, will be developed with a walking track and greenery. He further said permanent measures will be taken to prevent the colonies near Sitaramapuram area from water logging during heavy rains and floods. MSL 7

**SWACHH SARVEKSHAN:** President Draupadi Murmur will be conferring the prestigious Swachh Sarvekshan awards for the year 2024-25 on Thursday. A total 78 awards in four categories will be presented this year. The urban cleanliness and service delivery have been assessed under 10 parameters by the participation of over 14 crore people across the Country. PN 5

**BHADRADRI KOTHAGUDEM:** Bhadradri Kothagudem District collector Jitiesh V Patel appealed to the people especially youth to know their blood group and be prepared to save lives by donating blood in emergencies. He inaugurated a blood testing camp by transport department and Traffic police along with others at Kothagudem Railway Station. Speaking on the occasion he appealed to people to know their blood group. **(SOUND BYTE**) PTC/BKGM 5



**HOUSING MANCHERIAL:** Mancherial district collector Kumar Deepak informed that Indiramma houses will be distributed in three more rounds. Speaking after distributing ration cards at Lakshatipeta Mandal headquarter he said distribution of Ration cards is continuous process and all eligible will get the benefit of welfare programmes.

**(SOUND BYTE)** PTC/MCHL 5

**AXIOM-LANDING:** Indian astronaut Shubhanshu Shukla and three other crew members of Axiom-4 mission safely returned to Earth after their 18-day historic mission aboard the International Space Station. The SpaceX Dragon spacecraft splashed down in the Pacific Ocean off the coast of San Diego in California this afternoon. The crew will now undergo a seven-day rehabilitation program to adjust to Earth's gravity. Axiom-4 mission's space odyssey began on 25th of last month when the Falcon-9 rocket carrying the Dragon space capsule blasted off from Florida towards the International Space Station. Group Captain Shukla is the first Indian to visit the International Space Station (ISS) and the second Indian astronaut after Wing Commander Rakesh Sharma, who went to space in 1984. During his

stay aboard the ISS, Mr Shukla conducted seven India-specific microgravity experiments. These experiments are designed to generate critical data for future planetary missions and long-duration space habitation. On Sunday, NASA's Expedition Crew organised a traditional ceremony for the Axiom-4 crew. Speaking at the farewell ceremony, Mr Shukla described his space journey as truly incredible. This mission, dubbed Akash Ganga, is a collaborative effort between Axiom Space, US space agency NASA, and Indian Space Research Organization. NSD 17

**HOUSING:** Panchayati Raj Minister Anasuya Seethakka today said the government will examine to extend assistance through women SHGs and banks to those who could not complete Indiramma houses due to financial reasons. Speaking in Kamareddy she asked officials to work with commitment and recognise ground level problems and resolve them.

**(SOUND BYTE – SEETHAKKA)** PTC/ KMR 5



**BC RESERVATIONS:** Union Minister State for Home Bandi Sanjay Kumar today demanded the State government not to include any other section in the proposed 42 percent reservations for BCs. Speaking to the media in Sircilla, he said the proposal will be supported only if other communities removed from BC list. He said the 42 percent reservations should be benefit only BC sections. Earlier, he distributed Modi Gift Bicycles to 10th class students. He also announced that Modi Free Kits will be distributed to the students LKG onwards soon.

(**SOUND BYTE- MoS HOME**)

These Modi Kits include bags, water bottles, books, pens and pencils. He also participated in a students rally on the occasion. PTC/RJS 9

**BANKACHARLA:** Telangana State government today sought changes in the agenda of tomorrow's meeting with Jal Shakti Ministry. The meeting of the Chief Ministers of Telangana and Andhra Pradesh is scheduled for tomorrow to resolve issues relating to river water allocations. Meanwhile, in a letter written by the Telangana State Chief Secretary to the Secretary, Jal Shakti, the government expressed objection over including Banakacharla issue in the agenda. As per an official release, the Telangana government has raised objections over including Godavari Bankacharla link project in the agenda. The government opined that there is no need to discuss Bankacharla project as the project proposed to violate all existing related laws and pronouncements by tribunals. The State government

also asked to postpone the discussion on Godavari Bankarcharla link project and include the agenda proposed by Telangana. Telangana proposed to discuss all pending projects on Krishna, National status for Palamuru Dindi projects and allocation of 80 TMCs water to Pranahitha project among others.

Meanwhile, Minister of State for Home Bandi Sanjay Kumar demanded State Government to strongly present its version on Banakacharla before the Centre. He also assured that the Chief Minister will supported on Banakacharla beyond the politics. DESK 18

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 15th JULY, 2025**
**MSL:HR (Released at 17:31) PAGE NO: 05**

**HEADLINES**

1. Telangana state urged the Centre to revise the agenda of tomorrow's meeting on river water.
2. Indian Astronaut Subhanshu Shukhla along with three others of Axiom 4 mission safely returned today to earth after 18 day historic mission aboard the ISS.
3. Union Minister State of Home Bandi Sanjay Kumar demanded the State government to exclude others from BC reservations.
4. Light to Moderate rain likely to occur at some district for next three days.

**ORDER**

BANAKACHARLA – AXIOM 4 LANDING – BC RESERVATIONS – CM BULK DRUGS – INDUSTRY ELECTRICITY BILL -

**BREAK**

BRS - BRS EDUCATION - HOUSING – HOUSING MANCHERIAL – BHADRADRI KOTHAGUDEMT - MULUGU SHGs –WEATHER – CANTONMENT – SWACHH SARVEKSHAN – OTHER ITEMS IF ANY….